

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, జనవరి 29, 2025 — పేజీలు: 7


### రాజకీయ పార్టీల సహకారంతో పకడ్బందీ

# ఎన్నికల నిర్వహణ

**-మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు**

**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బాదావత్‌సంతోష్**



**నాగర్ కర్నూల్ :జనవరి 28ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలోని 3 మున్సిపాలిటీల్లో జరగనున్నఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్లకు 2026 సాధారణ ఎన్నికలలునిర్వహించేందుకు మంగళవారం ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం

### ఎన్నికల వ్యయ నియమాలపై

# కట్టుదిట్టమైన అమలు

- అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు
- వార్డు మెంబర్ అభ్యర్థులు పరిమితులు తప్పనిసరిగా పాటించాలి
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి బి. శ్రీనివాస్ బాబు




**మహబూబ్‌నగర్, జనవరి 28:**
మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్‌లకు జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికలు--2026లో వార్డు మెంబర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల వ్యయ పరిమితులు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి బి. శ్రీనివాస్ బాబు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్‌కు ముందే ఎన్నికల ప్రచార వ్యయాల నిర్వహణ కోసం ఏదైనా బ్యాంకులో ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలని, ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చు

### టి.జి. ఐపాస్ అనుమతుల్లో

# ఆలస్యం ఉండకూడదు

- గడువులోపే మంజూరుకు కలెక్టర్ ఆదేశాలు
- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పారిశ్రామిక అభివృద్ధిపై స్పష్టమైన దిశానిర్దేశం



### మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద ఎస్పీ

# బందోబస్తు పరిశీలన

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి28:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.బుధవారం ఆయన నారాయణపేట,మద్దూర్ మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా విధుల్లో



# ఎన్నికల వ్యయ నియమాలపై కట్టుదిట్టమైన అమలు

ఆ ఖాతా నుంచే చేయాలని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థి లేదా అతని/ఆమె ఎన్నికల ఏజెంట్ జాయింట్ అకౌంట్ తెరిచినట్లయితే, ఆ ఖాతా నుంచే ఖర్చులు నిర్వహించాలని సూచించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు రోజువారీ ఖర్చుల ఖాతాల నిర్వహణ రిజిస్టర్‌లో ప్రచార వ్యయాలను రోజు వారీగా నమోదు చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో వార్డు మెంబర్‌గా పోటీ చేసే అభ్యర్థులు గరిష్టంగా రూ.1,50,000 వరకు, మున్సిపాలిటీల్లో వార్డు మెంబర్ అభ్యర్థులు గరిష్టంగా రూ.1,00,000 వరకు మాత్రమే ఎన్నికల ఖర్చు చేయవచ్చని పేర్కొన్నారు.

రోజువారీ ఖర్చుల నమోదు పుస్తకాలను సమగ్రంగా నిర్వహించాల్సి ఉంటుందని, ఎన్నికల వ్యయ లెక్కల కోసం జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన నోటిఫైడ్ రేటు పట్టికను ఉపయోగించాలని తెలిపారు. సభలు, వాహనాలు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధిత మున్సిపల్ కమిషనర్ నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు.

వ్యయాలు చేసే సమయంలో వాటికి సంబంధించిన బిల్లులు, వౌచర్లు తప్పనిసరిగా తీసుకుని, రిజిస్టర్ల తనిఖీ సమయంలో చూపించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార ఖర్చులన్నీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారానే నిర్వహించాలని, అన్ని ప్రధాన చెల్లింపులు అకౌంట్ పేయీ చెక్కు, డ్రాఫ్ట్ లేదా ఖాతా బదిలీ ద్వారా చేయాలని స్పష్టం చేశారు.

ఎన్నికల మొత్తం ప్రక్రియలో ఒక వ్యక్తి లేదా సంస్థకు చెల్లించాల్సిన మొత్తం రూ.20,000 మించని పక్షంలో మాత్రమే నగదు రూపంలో చెల్లింపునకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఒకే వ్యక్తి లేదా సంస్థ నుంచి రూ.20,000 కంటే ఎక్కువ విరాళం లేదా రుణాన్ని నగదు రూపంలో స్వీకరించరాదని, అలాంటి లావాదేవీలు తప్పనిసరిగా బ్యాంకు మార్గం ద్వారానే జరగాలని చెప్పారు. విరాళాలు లేదా రుణాలు ఇచ్చే వ్యక్తులు, సంస్థల పూర్తి పేరు, చిరునామాలను నిర్దేశిత ప్రోఫార్మాలో నమోదు చేయాలని ఆదేశించారు.

తనిఖీల సమయంలో అభ్యర్థి, అతని ఏజెంట్, పార్టీ కార్యకర్తలు లేదా ఎన్నికల సామాగ్రిని తీసుకువెళ్తున్న వాహనంలో రూ.50,000 కంటే ఎక్కువ నగదు, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన మద్యం, ఆయుధాలు, బహుమతులు లేదా ఎన్నికల ప్రేరణకు ఉపయోగించే అక్రమ వస్తువులు లభిస్తే వాటిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కాలంలో నిర్వహించే మూడు దఫాల ఖర్చుల రిజిస్టర్ల తనిఖీలకు అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల్లోపు ప్రతి అభ్యర్థి తాము నిర్వహించిన ఎన్నికల ఖర్చుల పూర్తి వివరాలను సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించాల్సి ఉంటుందని, అలా చేయని పక్షంలో మున్సిపల్ చట్టం మరియు ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి హెచ్చరించారు. ఈ సూచనలు 28 న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమక్షంలో ఎఫ్ఎస్‌టీలు, ఎస్ఎస్‌టీలు, అసిస్టెంట్ వ్యయ పరిశీలనా అధికారులు, అకౌంటింగ్ బృందానికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి (వ్యయ మానిటరింగ్) ఆధ్వర్యంలో జారీ చేయబడినట్లు తెలిపారు.

## టి.జి. ఐపాస్ అనుమతుల్లో ఆలస్యం ఉండకూడదు

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి మంజూరు చేయాల్సిన అనుమతులను నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోపే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.

టి.ప్రైడ్ పథకం కింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఇద్దరికి ట్రాన్స్పోర్ట్ సెక్టర్‌లో రెండు ట్రాక్టర్లు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ముగ్గురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్, మరో ఇద్దరికి గూడ్స్ వాహనాల కోసం పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందని తెలిపారు.

ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్లలో కనీస మౌలిక సదుపాయాలకు సంబంధించి ఉన్న చిన్నపాటి పనులను వెంటనే చేపట్టాలని టి.జి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఎం. యాదయ్య, టి.జి.ఐ.ఐ.సి టీడీజెడ్ఎం వి.వి. సుబ్బారావు, జిల్లా రవాణా శాఖ అధికారి రఘు కుమార్, పర్యావరణ ఇంజనీర్ సురేష్‌తో పాటు సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల సహకారంతో పకడ్బందీ ఎన్నికల నిర్వహణ

జరిగిందనికలెక్టర్ అన్నారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 3 మున్సిపాలిటీల్లో పరిధిలో ఎన్నికల షెడ్యూల్? విడుదలైనప్పటినుండి ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు.ఎన్నికలషెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ 28-1-2026 ననామినేషన్ల స్వీకరణ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు,నామినేషన్‌దాఖలు చివరి 30.01.2026 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని,నామినేషన్ల పరిశీలన 31.01.2026 శనివారం ఉదయం 11.00 గంటల నుండి, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ 31.01.2026 శనివారం, పరిశీలనపూర్తయిన వెంటనే అప్పీల్ దాఖలు చేసుకునే చివరి 1.2.2026 ఆదివారం సాయంత్రం 5.00 గంటల వరకు,అప్పీల్స్ పరిష్కారం 2.2.2026 సోమవారం సాయంత్రం 5.00 గంటల వరకు, ఉపసంహరణకు చివరి తేదీ 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరక ఉంటుందని,తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత,పోలింగ్ తేదీ 11.02.2026 (బుధవారం) ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు,రీ-పోల్ ఉంటే 12.02.2026 (గురువారం)ఉంటుందని,ఓట్ల లెక్కింపు 13.02.2026 (శుక్రవారం) ఉ:8.00 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు.ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు తప్పక నామినేషన్ పత్రాల్లో పార్టీ పేరు విధిగా రాయాలని,పార్టీల తరపున బీఫామ్ అందజేసే వ్యక్తి పేరుతో రాష్ట్ర పార్టీ అందజేసిన ధ్రువీకరణ పత్రాన్ని ఈనెల 30 లోగా ఇవ్వాలనికలెక్టర్ అన్నారు.పోటీచేసే అభ్యర్థులు ఎస్సీ,ఎస్టీ అయితే నామినేషన్ కు 1250 రూపాయలు,ఓసి అభ్యర్థులకు 2500 చెల్లించాలని అన్నారు.ప్రతిఅభ్యర్థి లక్ష రూపాయలవరకు మాత్రమే ఎన్నికల్లో ఖర్చు చేయాల్సి ఉంటుందని,అభ్యర్థులు తప్పక నూతన అకౌంటును ఓపెన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు,అభ్యర్థులు,అధికారులు,ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు.ఎన్నికలు పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ (ఎంసీసీ) అమలులోఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు తావు లేకుండా అన్నీ రాజకీయ పార్టీల,అభ్యర్థులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు,పోస్టర్లు,ఫోటోలు తదితర అభ్యంతరకర ప్రచార సామగ్రిని తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా డేవిడ్ రాజు,బీఆర్ఎస్ పార్టీ తరపున శ్రీశైలం,నరసింహా,బిజెపి పార్టీ తరపున సుధాకర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,బి.యస్ పి పార్టీ తరపున రామకృష్ణ,వైయస్సార్ పార్టీ తరపున ఎండి హుస్సేన్,టిడిపి పార్టీ తరపున బాలకృష్ణ పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద ఎస్పీ

## బందోబస్తు పరిశీలన

ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిధిలో 164బి ఎన్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని,200 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా నిలవడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులకే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తుగా ర్యాలీలు నిర్వహించాలంటే,వాహనాల్లో మైక్ వినియోగించాలంటే తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజల సహకారం అవసరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు.గతంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబడినట్లే,మున్సిపల్ ఎన్నికలు కూడా శాంతియుతంగా జరగేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎస్?బీ ఎస్?ఐ నరేష్,మున్సిపల్ అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### - ఉపాధిహామీ పథకంలో మార్పులు కుట్రే : టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్

మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పేదల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధిహామీ పథకంలో మార్పులు చేస్తోందని పార్లమెంట్ ఇన్చార్జీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం బాధాకరమన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వ్యయం చేసేలా చట్టంలో మార్పులు చేసి, పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇది ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసే దిశగా సాగుతున్న కుట్రగా అభివర్ణించారు.


ఉపాధిహామీ పథకంలో చేసిన మార్పులను వ్యతిరేకిస్తూ గ్రామాల్లోకి వెళ్లి తీర్మానాలు చేపడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లో గ్రామపంచాయతీ సమావేశాలు, లేని చోట గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేలా సవరణలు చేసిందని ఆరోపించారు. ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామాల్లో చేసిన తీర్మానాలను టీపీసీసీకి పంపిస్తామని తెలిపారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో తీర్మానాలు పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పరిశీలకులు జంగారెడ్డి, రామారావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, నయీమ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం సాధించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్






**గద్వాల జనవరి 28(ప్రజా జ్యోతి డివిజన్):**
ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో నిర్దేశించిన సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం చేరుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పిలుపునిచ్చారు.నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన దేశంలోని 112 జిల్లాలలోని 513 బ్లాక్ లకు చెందిన ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా బ్లాక్ లకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు.ఇందుకుగాను అధికారులు గ్రామస్థాయి సర్పంచుల నుంచి రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధుల వరకు  అందరి సహకారం తీసుకొని ముందుకెళ్లాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికవడంతో ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు.వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ,ఐసిడిఎస్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు.మరుగుదొడ్లు లేని అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు.పశువులకు టీకాల విషయంలోనూ 100% లక్ష్యాలను సాధించేలా పనిచేయాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఈవో విజయలక్ష్మి,గట్టు మండలం ఎంపీడీవో చెన్నయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత,పిఆర్ ఏఈ రాజ్ కుమార్,డా.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముస్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**గద్వాల జనవరి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముస్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో,జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గద్వాల,అయిజ పట్టణాల్లో ఏర్పాటు చేసిన ముస్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం పరిశీలించారు.ముందుగా గద్వాల పట్టణంలోని ముస్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ,అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ,నిర్వహణ తీరుపై మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ తో చర్చించారు.అలాగే నామినేషన్ సమయంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్యతో వివరాలు తెలుసుకున్నారు.నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుతంగా,సజావుగా సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అయిజ పట్టణంలోని న్యూ గంజి ప్రాంతంలో ఏర్పాటు చేసిన ముస్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ జరుగుతున్న నామినేషన్ ప్రక్రియపై మున్సిపల్ కమిషనర్ సైదులుతో చర్చించగా,భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ వై.మొగిలయ్య,శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ టాటాబాబు,అయిజ ఎస్ఐ శ్రీనివాస్ లతో సమీక్షించారు.నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా,క్రమబద్ధంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇరు పట్టణాల్లో నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ,ట్రాఫిక్?కు అంతరాయం కలగకుండా,అభ్యర్థులు మరియు ప్రజలకు అసౌకర్యం కలగని విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.
ముస్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సమయంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తుందని,ప్రజలు పోలీస్,ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఏఐటియుసి డైరీ,క్యాలెండరు ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్: జనవరి 28ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,నాగర్ కర్నూల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే, చిక్కుడు వంశీకృష్ణ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి లు మంగళవారం ఏ.ఐ.టీ.యు.సిక్యాలెండర్ మరియు డైరీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూభారతదేశంలో మొట్టమొదటగా ఏఐటియుసిసంఘం ఏర్పడిందని,పొత్తిలోనే ఏఐటీయూసీ కార్మిక సంఘం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటునెనిరంతరం కార్మికులు,కర్షకులకు సమాన పనికి సమాన వేతనం కోసం హక్కులు సాధించిందనినిరంతరం పోరాటాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్,జిల్లా సహాయ కార్యదర్శి దాంగాంట్ల వెంకట్ స్వామి,నాయకులుకేసుముల్లా శివకృష్ణ,హమాలి యూనియన్ జిల్లా నాయకులు గొర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.




# పిఎండిడికేవై ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలి

### కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే



**గద్వాల జనవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
పిఎండిడికేవై(ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన)తో వ్యవసాయ,అనుబంధ రంగాల్లో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పిఎండిడికేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైన నేపథ్యంలో పథకం అమలుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు తమ పొలాల్లో వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలు పండించడమే కాక అనుబంధ రంగాలైన మత్స్య,పాడి పరిశ్రమ,తదితర రంగాల్లో కూడా రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు కావాల్సిన సహాయ సహకారాలను పిఎండిడికేవై ద్వారా అందించాలన్నారు.జిల్లాలో బీచుపల్లి వద్ద ఆయిల్ మిల్లు కూడా ఉండడంతో ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ద్వారా లబ్ధి పొందేలా అవసరమైన శిక్షణ రైతులకు ఇవ్వాలని సూచించారు.వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలంటే కృషి విజ్ఞాన కేంద్రం వంటి శిక్షణ సంస్థలు రైతులకు అవసరమైన ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.నాబార్డ్,ఇతర బ్యాంకింగ్ రంగాలు ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీ రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తుండడంతో అర్హులైన అన్నదాతలందరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కింద నీటిపారుదల పుష్కలంగా ఉండడంతో వ్యవసాయంతో పాటు చేపల పెంపకానికి ప్రోత్సహించాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ,అనుబంధ రంగాల ప్రగతికి ఇప్పటికే వివిధ పథకాలను ప్రవేశపెట్టినందున వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు.జిల్లాలోని రైతులు పీఎండీడీకే వై తో ఆర్థికంగా లబ్ధి పొందేలా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఏఓ సక్రియ నాయక్,సంగీత లక్ష్మి,ఉద్యానవన శాఖ అధికారి అక్బర్,పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,ఎల్డిఎం శ్రీనివాసరావు,మత్స్య శాఖ అధికారిని షకీలా భాను,కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ రెడ్డి,నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### నాలుగో వార్డ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ మఠం బిక్షపతి.

**సదాశివపేట  జనవరి 28 ప్రజాజ్యోతి:**
పట్టణంలోని నాలుగో వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి నసీర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం నాడు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలు చేయని హామీల  బాకీ కార్డులను ప్రజలకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో  మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్.  పార్టీ పెద్దలు కోడూరి అంజయ్య. చింత సాయినాథ్. చంద్రసేనుడు. వార్డు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు



# రజక వృత్తిదారులకు అండగా ఉంటా

## -క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జనవరి 28 ప్రజా జ్యోతి**

తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిల బొడ్డుపల్లి కృష్ణ ఆధ్వర్యంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారంఎమ్మెల్యే రాజేష్ రెడ్డి రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రజకులను అన్ని విధాల ఆదుకుంటుంన్నామని గత ప్రభుత్వహయాంలో ఇచ్చిన ఉచిత విద్యుత్తు 250 యూనిట్లను నిరంతరం కొనసాగిస్తున్నామనిఅదేవిధంగా రజకులకు వున్న ఏ సమస్యలైనా పరిష్కరించడానికి సహకారం ఉంటుందన్నార.మీ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రజకుల పరిష్కారం అయ్యేటట్టు చూస్తానన్నారు. బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించినట్టుగానే రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చేసుకున్న సొసైటీలకు 30 లక్షలు చొప్పున ఖాతాల్లో జమచేయాలని,దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీ జాబితాలో చేర్చి,తెలంగాణలో కూడ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి 4000 పెన్షన్ మంజూరు చేయాలని,రాష్ట్రంలోని కార్పొరేషన్లకు పాలకమండల్ ఏర్పాటు



చేసినట్టుగానే రజక ఫెడరేషన్ పాలక మండలి ఏర్పాటు చేయాలని మేజర్ గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలు, మండల,జిల్లా కేంద్రాల్లో రజక సంక్షేమ భవనాలు నిర్మించి ఇవ్వాలని,ట్యాంక్ బండ్ పై వీర వనితఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కొట్ర,శేఖర్,మారేడు శివ శంకర్ ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి,చిన్నపాగ శ్రీనివాస్,దాంగట్లవెంకటస్వామి,శ్రీనివాస్,హరినాథ్ పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేయటంలో బిఆర్ఎస్ పార్టీ వాళ్లకే తగును

## -నాపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏసిపికి ఫిర్యాదు చేసిన సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 28:**

నిజాన్ని అబద్ధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి బుధవారం రోజున హైదరాబాదులో నర్సింగ్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లో ఏసీపీకి పిర్యాదు చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ..నమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ పత్రిక ఆ పత్రికలో అలంపూర్ లో నామీద లేనిపోని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని నన్ను బదులం చేయాలని పత్రికలో సృష్టిస్తూ రాస్తూ ఉన్నారు.కేటీఆర్,హరీష్ రావు, క్రిశాంక్ లపై కేసు నమోదు చేయాలని అల్లంపూర్ లో 44వ నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతుండగా ఆ రోడ్ వర్క్ కి భాష అనే వ్యక్తి ఉండగా ఆ జెసిపి ద్వారా భ్రమరాంబ అనే కంపెనీ వారు ఆ భాష ద్వారాపనిచేయించుకోవడం జరిగింది.ఎవరైతే అక్కడ రోడ్డు వర్క్ పని చేసినారో ఆ వ్యక్తికి డబ్బులు ఇవ్వకపోగా ఏదో విధంగా సంపత్ దగ్గరికి పోతే ఆ డబ్బులు కొంతైనా వస్తవేమో అని ఆలోచనతో నా దగ్గరికి రావడం జరిగింది అది వాస్తవం నేను కూడా ఫోన్లోనే మాట్లాడడం జరిగింది.ఇద్దరు జేసీబీ ఓనర్ల మధ్య జరిగినటువంటి ఒక సంఘటనను ఆసరా చేసుకొని కుట్ర పూరితంగా,ఉద్దేశపూర్వకంగా పచ్చి అబద్దాలను నమస్తే తెలంగాణ అనే బిఆర్ఎస్ పార్టీ సొంత పత్రికలో ప్రచురించి జెసిబి ఓనరు స్థానికంగా ఉండే భాష అనే వ్యక్తికి ఇవ్వాల్సిన 8లక్షల రూపాయలు ఇవ్వకపోగా
నేను భాషాకి పైసలు ఇమ్మని వారికి చెప్తే వారు 8లక్షలను కాస్త 8కోట్ల రూపాయలుగా తీర్చిదిద్ది ఆ డబ్బు నేను అడిగాను అని జెసిబికి కాదు అని నమస్తే తెలంగాణలో ఒక తప్పుడు వార్త ప్రచురించి తప్పుడు వార్తను వారి యొక్క పెయిడ్ మీడియా ఛానెల్స్ ఏవైతే ఉన్నాయో తెలుగు స్క్రైబ్ లాంటి యూట్యూబ్ ఛానెల్స్ లో విచ్చలవిడిగా ప్రచారం చేసి దాంతోపాటు
అదే ఆర్టికల్ నీ బేస్ చేసుకొని బిఆర్ఎస్ పార్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ అయినటువంటి కేటీఆర్ ట్వీట్ చేయడం హరీష్ రావు ప్రెస్ మీట్ పెట్టడం క్రిశాంక్ వాళ్ళ స్పోక్ పర్సన్ కూడా ప్రెస్ మీట్ పెట్టడం ఈ తెలుగు స్క్రైబ్ గాని నమస్తే తెలంగాణ కానీ ఈ యూట్యూబ్ ఛానెల్స్ పచ్చి అబద్ధాన్ని నిజంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేయడం ఏమాత్రం వాస్తవం లేకుండా వారు ఇచ్చినటువంటి కంప్లైంట్ లో కూడా ఒక్క ముక్క కూడా నా గురించి కానీ నేను వారికి డబ్బులు డిమాండ్ చేసినట్టు కానీ ఎక్కడా లేదు.అంత మంచిగా చదువుకున్న వాళ్ళు కూడా కుట్రపూరితంగా ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీని నన్ను బద్నాం చేయాలని అప్రతిష్టపాలు చేయాలని చేసినటువంటి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూనే పదేపదే మీడియా వేదికగా చెప్పినం ఏమి లేదు చూసుకోండి ఊరికినే పేపర్ చూపించి అబద్ధాలను వక్రీకరించి మాట్లాడకండి మీస్థాయికి అది మంచిది కాదు అని కూడా చెప్పటం జరిగింది.చెప్పినప్పటికీ వినకుండా నా వ్యక్తిత్వ అహనానికి పాల్పడ్డారు ఏఐసీసీ కార్యదర్శిగా వివిధ రాష్ట్రాలలో పని చేస్తూ 35 సంవత్సరాలు నిష్కలంకంగా ఎక్కడ కూడా మచ్చలేకుండా 35 సంవత్సరాలు రాజకీయాలలో ఉన్న శాసనసభ్యుడిగా పనిచేశా అటువంటినా గౌరవానికి భంగం వాటిల్లింది నా వ్యక్తిత్వాన్ని అహనం చేశారు కనుక చట్టరీత్యా చర్య తీసుకోవాలని చెప్పి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయటం జరిగింది. తర్వాత కూడా ఏ వేదికైనా పోలీస్ స్టేషన్ కానీ కోర్టు కానీ ఎక్కడికి అయిన పోత కానీ ఈ వ్యక్తిత్వ అహనానికి పాల్పడ్డ వారి మీద చట్టరీత్యమైన చర్యలు తీసుకోవాలి,ఇదేవిధంగా ఒక నాకే కాదు కాంగ్రెస్ పార్టీ ఏది మాట్లాడిన పచ్చి నిజం మాట్లాడిన దానిని అబద్ధంగా లేదంటే పచ్చి అబద్దాన్ని నిజంగా చిత్రీకరించడానికి మా నాయకుల మీద చాలామంది మీద చూస్తా ఉన్నారు.వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు మక్తల్ మున్సిపాలిటీలో నాలుగు నామినేషన్లు దాఖలు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి):**

మక్తల్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వంలో మొదటిరోజు మూడు వార్డులకు గాను నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. బుధవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశారు. అయితే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో తొలి రోజు మున్సిపాలిటీలోని 6వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థులుగా ఎరుకలి మారెప్ప,ఎరుకలి ఎల్లప్ప ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా,9వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా కావలి అనసూయమ్మ,10వ వార్డు కౌన్సిలర్ స్వసంత్ర అభ్యర్థిగా డి.స్వరూపరాణి నామినేషన్ దాఖలు చేశారు. మూడు వార్డులకు గాను నాలుగు నామినేషన్లు దాఖలా అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాంలాల్ రాథోడ్ ఆరు మంది ఎస్ఐలు,25 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



# ఖాజీపూర్ గ్రామంలో గ్రామ సభ సమావేశం

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం - సర్పంచ్ సాయప్ప హామీ



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి28:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం ఖాజీపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ సమావేశం శాంతియుతంగా జరిగింది.ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప అధ్యక్షత వహించారు.గ్రామంలోని తాగునీటి సమస్య, వీధిలైట్ల ఏర్పాటు,డ్రైనేజీ సదుపాయం,అంతర్గత రోడ్ల అభివృద్ధి,పారిశుధ్యం వంటి అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను సభలో ప్రస్తావించారు.వాటిని శ్రద్ధగా విన్న సర్పంచ్ సాయప్ప మాట్లాడుతూ ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన,ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్,ఉపసర్పంచ్ భీమమ్మ,వార్డు సభ్యులు శాంత్ కుమార్,నవీన్ కుమార్,పద్మమ్మ,జి.పద్మమ్మ,కే.గోవిందు,అనసుజా,బాలకృష్ణ,గ్రామపెద్దలు,మహిళలు,యువకులు
యండి.ఖాజా,పి.కృష్ణ,కె.లాలప్ప,ప్రభు,బీములు,ఆశ వర్కర్లు విఓఏలు అంగన్వాడి టీచర్,వివిధ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్లునందిని విక్రమార్కని సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి:**

హైదరాబాద్ లోని సుహాస్ ప్రాజెక్ట్స్ ఆఫీసులో నిర్వహించిన ప్రతేక పూజా కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కసతీమణి శ్రీమతి.మల్లు నందిని విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు వారిని మర్యాదపూర్వకగా కలిసి వారిని ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సుహాస్ ప్రాజెక్ట్స్ చైర్మన్ శ్రీమతి. శ్రీ. సమ్మినేని సుజాత - కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ దరఖాస్తులు

**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, సదాశివపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రజలకు తెలియజేయడమైనది.తేదీ: 28-01-2026 నుండి 30-01-2026 వరకు, ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అర్హత గల అభ్యర్థుల నుండి నామినేషన్ దరఖాస్తులు స్వీకరించబడతాయి.మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయదలచిన అర్హులైన అభ్యర్థులు నిర్ణయించిన తేదీలు మరియు సమయాలలో పై పేర్కొన్న కార్యాలయంలో తమ నామినేషన్ దరఖాస్తులను సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది.నిర్దేశించిన గడువు మరియు సమయం తర్వాత నామినేషన్ దరఖాస్తులు స్వీకరించబడవు.

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదంచేయండి

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 28:**
దేశవ్యాప్తంగాఫిబ్రవరి 12న జరిగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలలో అధికార యంత్రంగానికి సమ్మె నోటీసులు అందజేసి,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నరసింహ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు 2025 ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకుపిలుపునిచ్చాయని తెలిపారు.29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్నఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెనునిర్వహిస్తున్నామని తెలిపారు.కార్మిక వర్గ హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని



కోరారు.కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలు చేయాలని,కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మాశపోగు వెంకటేశ్వర్లు,వివోఎల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి,వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు జయాకర్,ఆనంద రాజు, సివిల్ సప్లై యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, యం.శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతి వారి సామర్థ్యాల సాధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి:**
బుధవారం రోజున సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ఏ.ఎం.ఎస్ హైస్కూల్ లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఎంఈవో మాట్లాడుతూ కాంప్లెక్స్ మీటింగ్స్ ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో తరగతి వారిగా ఎఫ్.ఎల్.ఎన్, ఎఫ్.ఎల్.ఎస్ మాక్ టెస్ట్ మరియు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకుఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి(ఎఫ్.ఎల్.ఎన్), ముఖ్య అంశాలలో ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక సంఖ్యాశాస్త్రంలపై పిల్లలందరూ నైపుణ్యాలను సాధించేలా చూడటం, భవిష్యత్తులో నేర్చుకోవడానికి ఇది పునాదిగా మారుతుందని తెలిపారు. ప్రతి ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించబోయే ప్రాథమిక అభ్యాస అధ్యయనం(ఎఫ్.ఎల్.ఎస్)



మాక్ టెస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,4వ తరగతి విద్యార్థులకు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా 5వ తరగతి ప్రవేశానికి,ప్రతి పాఠశాలకు అందించిన గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ ఐటం బ్యాంకులోని అంశాలపై, ప్రతి విద్యార్థి సాధించే విధంగా కృషి చేయాలని ముఖ్య ఉద్దేశంతో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్యానల్ ఇన్స్ స్పెక్షన్ నోడల్ ఆఫీసర్ సురేష్,జిల్లా ప్యానల్ ఇన్స్ స్పెక్షన్ సభ్యుడు వల్లభ జోషి,ఎమ్మార్పీలు పద్మ, సురేష్ ,మహేష్,పాఠశాలల హెచ్ఎంలు,టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# లీగల్ సర్వీసెస్ సెక్రటరీ శ్రేదేవి సహకారంతో 16 మంది కార్మికులకు విముక్తి

**నాగర్ కర్నూల్ : 28 జనవరి ప్రజా జ్యోతి**

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏ.శ్రీదేవిసహకారంతో తెలకపల్లి గ్రామానికి 16 మందికార్మికులు విముక్తి పొందారు.నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లికి చెందిన బద్దుల మురళి తండ్రి నిరంజన్ జనవరి 06-2026న,మహారాష్ట్రలోని పర్బాని జిల్లాలో గుంపు మేస్త్రి చెరలో ఉన్న తన తల్లిదండ్రులను రక్షించాలని కోరుతూ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ ఏ.శ్రీదేవి కి దరఖాస్తు చేసుకున్నాడు.డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్కార్యాలయ సిబ్బంది ఇచ్చిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్లకుచెందిన గుంపుమేస్త్రి భూషపాక ఎర్రయ్య తన మాయమాటలతో తన తల్లిదండ్రులైన బుద్ధుల నిరంజన్,బుద్ధుల రేణుకలను మహారాష్ట్రలోని పర్బాని జిల్లాలో రోడ్డు పనులలో ఉదయం 06గంటల నుంచి రాత్రి : 07 గంటల వరకు వెట్టిచాకిరి చేయిస్తూ తినడానికి సరైన భోజనం, ఉండేటందుకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా వారిని అనేక విధాల ఇబ్బందులకు గురిచేస్తూ జీతం ఇవ్వకుండా అడ్వాన్సులోనే కట్ చేస్తూ ఇబ్బందులు పెట్టాడని తన తల్లితండ్రులతోపాటు మరో 14 మందిని కూడా వేధిస్తున్నాడని,గుంపు మేస్త్రి చెరనుంచి వారిని కాపాడాలని జిల్లాలీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీకి సమర్పించినదరఖాస్తులో పేర్కొన్నాడని తెలిపాడు.అందుకు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీదేవిస్పందించి



కాసర్మికులు పనిచేస్తున్న ప్రదేశమైనమహారాష్ట్రలోని పరబాని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పరిధిలో ఉండడంతో పరభాని డిస్ట్రిక్ట్లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీకి సమాచారం అందించగా వారు వెంటనే స్పందించి నేషనల్ ఆదివాసి సాలిడారిటి కౌన్సిల్ వారి సహకారంతో మొత్తం 16 మంది కార్మికులను గుంపు మేస్త్రి చెర నుండి జనవరి 23-2026 న విముక్తి కల్పించడం జరిగింది.తమను గుంపు మేస్త్రి చెర నుండి విముక్తి కల్పించినందుకు చొరవ చూపిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ సెక్రటరీ శ్రీదేవి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చెయ్యొద్దు.

సదాశివపేట జనవరి28 ప్రజాజ్యోతి : మండలంలోనినిజాంపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేయొద్దని గ్రామ సర్పంచ్ జుర్రిగల తులసి సత్యనారాయణ అన్నారు. బుధవారం గ్రామంలోని ఉపాధి కూలీలతో కలిసి ఆమె మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిటుకుల బుచ్చి రాములు మాజీ సర్పంచ్ గోపాల్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మేట్స్ అశోక్ రాజ మల్లేశ్వరి సత్యనారి షమీం అన్నపూర్ణ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**నాగర్ కర్నూల్ : జనవరి 28 ప్రజా జ్యోతి**
ఫిబ్రవరి 12న,దేశవ్యాప్త సార్వార్థిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ఏఐటీయూసీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 సంవత్సరాల కాలంలో దేశంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లనుతీసుకురావడం జరిగిందని,ఈ కోడ్స్ ప్రధాన ఉద్దేశం కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు లేకపోవడం ఈఎస్ఐ, పిఎఫ్ కనీస వేతనాలుచట్టంలో రూపొందించకుండా పెట్టుబడిదారులకు మేలు చేసే విధంగా చట్టాలను రూపొందించారని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చెసి,మరొకవైపు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని అందులో భాగంగానే
యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వామపక్ష పోరాటాల ఫలితంగా సాధించుకున్న గ్రామీణఉ పాధిహామీ పథకాన్ని నీరుగార్చేలా
ఈ పథకానికి నిధులు తగ్గించి పథకం నుంచి పూర్తిగా తప్పించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు,కార్మిక చట్టాలను పూర్తిగా చిన్నం చేసేందుకు పెట్టుబడిదారులకు మేలుచేసే చట్టాలను రూపొందించారని తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని
డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఊరులో మొదటి రోజు 14 నామినేషన్లు దాఖలు

### మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారి శివాజీ




**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి :**
సదాశివపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయానికి 14 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మున్సిపల్ ఎన్నికల అధికారి కమిషనర్ శివాజీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి మొదలైన నామినేషన్ల పర్వం మొదటగా ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అర్జున్ పనికృష్ణ. ఆరో వార్డ్ బిఆర్ఎస్ పార్టీ నాగుల మానెమ్మ . మానెమ్మ. ఏడో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి. 10 వార్డ్ కంది నర్సింలు. పదో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం. 11వ వార్డ్ బిజెపి అభ్యర్థి ఓదెల రాజేశ్వరి మాణిక్యరావు.14వ వార్డుకు చెందిన రాయపాడు స్వరూప 16 వార్డు కు చెందినన దొడ్లే విజయలక్ష్మి. 20 వాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ.22 వార్డు స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం. 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వడ్ల మహేశ్వరి వీరేశం. 23 వ వార్డు వి లక్ష్మీ ప్రియ. 24 వార్డు కిరణ్. 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ముద్ద శశికళ నాగనాథ్ లు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.



# ఎంసీసీ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

**-ఎన్నికల ఉల్లంఘనలపై కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి)ను కఠినంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యవేక్షణ బృందాలకు ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు, అమరేందర్ దేవ సహాయంతో కలిసి కలెక్టర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, జోనల్ అధికారులు, నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం జిల్లాలో అమలులో ఉన్న ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఎంసిసి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని, చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్టి బృందాలు తనిఖీలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. రాజకీయ సభలు, ప్రచార కార్యక్రమాలు, అనుమతులు, అనుమతి పొందిన వాహనాల వినియోగం వంటి అంశాలపై క్షుణ్ణంగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో రెండు పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఇవి 24 గంటల పాటు నిఘా కొనసాగించాలని తెలిపారు.తనిఖీల సమయంలో తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసేలా చేపట్టే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి తగిన కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు



# సంగారెడ్డిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎన్నికల శంఖారావం

**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంగారెడ్డి జిల్లా విభాగం ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని మరియు పార్టీ మ్యానిఫెస్టోను వెల్లడించారు.

ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు:

ఎన్నికల గుర్తు: మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ 'కత్తెర' గుర్తుపై పోటీ చేస్తున్నారని, ప్రజలందరూ ఈ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని రమేష్ యాదవ్ కోరారు.

మ్యానిఫెస్టో విడుదల: బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. స్థానిక పట్టణ సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన మరియు పేదల సంక్షేమానికి తమ పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

నాయకత్వం: ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నాయకులు:



అనిల్ కుమార్ (సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు)
ప్రేమలత (మహిళా అధ్యక్షురాలు)
నవాజ్ (మైనార్టీ అధ్యక్షులు)
రవికుమార్ (సంగారెడ్డి మండల అధ్యక్షులు)
సాయిలు (కలెహెర్ మండల అధ్యక్షులు)
యూసఫ్ (మునిపల్లి మండల అధ్యక్షులు)

మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సత్తా చాటబోతుందని, సామాన్యులకు పట్టం కట్టడమే తమ లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడమే ఏకైక లక్ష్యం

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ ఎన్నిక**

**టి డబ్ల్యూ జె ఎఫ్ పోరాటాల ఫలితమే 103 జీవో**

**నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడమే ఏకైక లక్ష్యంగా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పోరాడుతుందని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో ఆఫీస్ పై ఉన్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ నియోజకవర్గం సమావేశాన్ని నిర్వహించారు కార్యక్రమానికి కావలి పరశురాం అధ్యక్షతన వహించగా.. ముఖ్య అతిథులుగా జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లికార్జున సాగర్, రామచందర్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.పరిపూర్ణం, పి. వెంకటస్వామి,ఉపాధ్యక్షులు చారకొండ వెంకటేష్, సయ్యద్ షఫి హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య కార్డు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టు బాధ్యతతో వార్తలు రాసి గౌరవాన్ని కాపాడుకోవాలని, వ్యక్తిగత వార్తలు రాయకుండా సమాజానికి అవసరమైన వార్తలు రాసి జర్నలి దానికి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఒక వర్గానికి వార్తలు రాసి తమ ఉనికిని కోల్పోకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి నిస్వార్ధంగా మంచి కంటెంట్ ఉన్న వార్తలు రాసి గుర్తింపు పొందాలని సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని టీ డబ్ల్యూ జె ఎఫ్ ఫలితమే 103వ జీవో వచ్చిందని గుర్తు చేశారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 143 సంఘం జర్నలిస్టుల గురించి ఏమి చేయలేదని,75 సంవత్సరాలు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న సంఘం ఐజ యు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటికీ జర్నలిస్టుల సమస్యలను గాలి పొదిలి ఇష్టం వచ్చిన జీవోలు తీసుకువచ్చి జర్నలిస్టులను




కన్ఫ్యూజన్లో పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చిన్న మధ్య అనే భేదం లేకుండా అందరికీ సమానంగా అన్ని పత్రికలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నాగర్ కర్నూల్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ డివిజన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా కావలి పరశురాం,
ప్రధాన కార్యదర్శి జితేందర్,
ఉపాధ్యక్షులు పి.వెంకటేష్,కొమ్ము అనిల్ కొడిదల శ్రావణ్,
కోశాధికారిగా రఘు,
సహాయ కార్యదర్శిలుగా హమీద్ ఖాన్, సల్మాన్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని సంఘంలో అందరం సమానమే ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పోరాటాలు చేసి జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్,జిల్లా ఉపాధ్యక్షుడు రజిని బాబు,జిల్లా సహాయ కార్యదర్శిలు కారంగి కార్యదర్శిలుగోవింద్ ,కార్యవర్గ సభ్యులు మహేష్ సురేందర్ వివిధ మండలాల పత్రికల రిపోర్టర్లు శ్రీను మల్లేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తా...



**సదాశివపేట జనవరి 28 ప్రజాజ్యోతి:**
జరగనున్న పురపాలకం సంఘం ఎన్నికలలో3 వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మూడవ వార్డు అభివృద్ధికి తోడ్పడుతానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిరు ఇంటింటి ప్రచారంనిర్వహించారు..
ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు అభివృద్ధికి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ఓటర్లకు హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్, ప్రేమ్ సాగర్, మోహన్ కృష్ణ ,మని, లాజర్, నితిన్, దిలీప్, భరత్. సత్యానందం, నరేష్, చిరు యువసేన సైనికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా గ్రామాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్లకు వినతి





**అలంపూర్,ఐజా (ప్రజాజ్యోతి) జనవరి 28:**
అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ బుధవారం రోజున గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ..మా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు,తదితర మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అలాగే గ్రామం మీదుగా గట్టు మండలం చిన్నోనిపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ గ్రామానికి వెళుతున్న ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఆరోడ్డుకు మరమ్మత్తు చేయించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ను కోరారు.సర్పంచుల వెంట కాంగ్రెస్ నాయకులు బడే సాబ్ యాదవ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

**కొల్లాపూర్ జనవరి 28 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఐ డి కార్డుల ను గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ గారు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్ ఉప సర్పంచ్ మూలే సంధ్యా రాణి భరత్ గారు,7 వ వార్డ్ మెంబర్ శశి నాయుడు గారు,10 వ వార్డ్ మెంబర్ ఖలీల్ గారు, 11వ వార్డ్ ఇంచార్జ్ నభీ ,12 వార్డ్ యాగౌస్ ,13 వ వార్డ్ కొత్తపేట కురుమూర్తి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ హుస్సేన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఫీ, మరియు దీ=ా కార్యకర్తలు రవి గౌడ్, డ్రైవర్ బాలస్వామి గారు, పులి శ్రీను , బత్తిని వెంకటేష్ , సుధీర్ ,నవీన్ తదితరులు పాల్గొనారు.



# మునిసిపాలిటీ నామినేషన్లు

**కొల్లాపూర్ జనవరి 28 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా వివిధ పార్టీల నుండి నామినేషన్లు పట్టణ పరిధిలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్షన్ అధికారి సమక్షంలో మునిసిపాలిటీలో కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు బుధవారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు వేస్తున్నారు, టీఆర్ఎస్ పార్టీ నుండి.3 కాంగ్రెస్ పార్టీ నుండి.3 ఇండిపెండెంట్.1. మునిసిపాలిటీ లో వార్డుల ప్రకారంగా నామినేషన్ బుధవారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్షన్ అధికారుల సమక్షంలో నామినేషన్ వేసిన అభ్యర్థుల పేర్లు 13 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ వేసిన వంగ అనూష,

14వ. వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నరసింహారావు,

18. వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గౌతమ్ శ్రీదేవి.

-0 1వ వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాచు పల్లి సరోజ.

మునిసిపల్ కౌన్సిలర్ గా నామినేషన్ వేసిన టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పేర్లు.5వ వార్డు నుండి కట్ట శ్రీనివాసులు నామినేషన్ వేశారు.6వ వార్డు నుండి నామినేషన్ వేసిన అభ్యర్థి బద్దుల లక్ష్మి.10వ వార్డు నుండి నామినేషన్ వేసిన అభ్యర్థి పుట్టపాగా రాముడు. ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన అభ్యర్థులు.

## ఐదు వార్డులకు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి











**కొల్లాపూర్ జనవరి 28 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ మునిసిపాలిటీ కౌన్సిలర్లుగా పోటీచేసే ఐదు వార్డుల టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రకటించారు. కొల్లాపూర్ మునిసిపాలిటీలో ఉన్న 19 వార్డులాలో ఐదు వార్డుల కౌన్సిలర్లను భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రకటించినది మూడో వార్డు ఎస్సీ మహిళ కౌన్సిలర్ పోటీ చేసే అభ్యర్థి బందారు వెంకట రమణమ్మ ను అలాగే 12వ వార్డు బీసీ జనరల్ అభ్యర్థిగా ఇటిక్యాల సాయిరాం యాదవ్ 15వ వార్డు ఎస్టీ జనరల్ కౌన్సిలర్ అభ్యర్థిగా మానవపాడు కృష్ణమూర్తి 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ 16వ వార్డు జనరల్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఊరి కృష్ణ ఇట్టి పేర్లను మాజీ ఎమ్మెల్యే బీర వర్ధవర్ధన్ రెడ్డి ప్రకటించారు.

# అంతు చిక్కని తెగుళ్లతో వేప చెట్టుకు ముప్పు...!

- చెట్ల ఆకులు. కొమ్మలు మొదలు, సైతం ఎండిపోతున్న మైనం గ్రామ గ్రామీణ పట్టణ. ప్రాంతాలలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితిలో
- సర్వరోగ నివారిణి అయినా వేప చెట్టుకు మళ్లీ మొదలైన ముప్పు
- ప్రభుత్వం స్పందించి చెట్ల పరిరక్షణ చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు

**చిన్నంబావి జనవరి 28 (ప్రజాజ్యోతి)**

సర్వ రోగ నివారిణి అయినా వేప చెట్టుకు ముప్పు వాటిల్లింది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడైనా పచ్చగా కళకళలాడుతూ కనిపించే చెట్లు నేడు ఆకులు మొదలు కొమ్మలు, కాండం వరకు పూర్తిగా ఎండిపోయి కళా విహీనంగా దర్శనమిస్తున్నాయి. ఇదివరకు నాలుగైదు సంవత్సరాల క్రితం ఈ పరిస్థితులు ఉండగా మళ్లీ ఇప్పుడు ఎక్కడ చూసినా వేప చెట్లు ఎండిపోయి కనిపిస్తుండటం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప చెట్టు మానవాళి ఎన్నో అవసరాలను తీరుస్తూ దీర్ఘకాలిక వ్యాధులను న్యాయం చేస్తాన్నాయని అటువంటి చెట్లు కళ్ళముందరే ఎండిపోతున్నాయని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... వేపాకు. వేప పూత. కొమ్మలు. కాయలు. గింజలు ఇలా ప్రతి ఒక్కటి మనిషిని ఆరోగ్యంగా ఉంచడానికి పనికొస్తాన్నాయి. నీడ స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు వేపచెట్లకలప ఇంటి తలుపులు. కిటికీలు. బీరువాలు. మంచాలు ఒకటేమిటి రకరకాల గృహోపకరణాలు తయారుకు ఉపయోగ పడుతోంది. గ్రామీణ ప్రాంతాలలో వేప చెట్లను ఎల్లమ్మ తల్లిగా పూజిస్తారు. ఎంతో విశిష్టతగల ఈత చెట్టు నేడు ఎక్కడ చూసినా ఎండిపోయి కనిపిస్తుండటంతో సర్వత్రా ఆందోళన మొదలైంది. నాలుగైదేళ్ల క్రితం ఈ పరిస్థితులు కనిపించాయని మళ్లీ ఇప్పుడు అంతుచిక్కని తెగుళ్లతో చెట్లు మొత్తం ఎండిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలుత ఆకులు ఆపై కొమ్మలు. చివరికి కాండం కూడా ఎండిపోతొందని అయినా చెట్లను పరిరక్షించేదానికి ఎలాంటి చర్యలు జరగడంలేదని వాపోతున్నారు. వేప చెట్లు లేని ఊళ్లోను ఊహించలేమని ఇంతటి విశిష్టతను సంతరించుకున్న ఏప చెట్లను పరిరక్షించుకోకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు. పంటలకు చీడ పీడలు ఆశిస్తే వెంటనే అక్కడికి వెళ్లి పంటలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ. పీడలు నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించే వ్యవసాయ శాస్త్రవేత్తలు వేప చెట్లు ఎండిపోతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు . ఇట్టి పెరట్లో వేప చెట్టు ఉంటే ఆ ఇంట్లో ఉండే మనుషులకి ఎలాంటి రోగాలు దారి చేరవని చెబుతూూటామని అలాంటి చెట్టుకు నేడు ముప్పు వాటిల్లితే మౌనం పాటించడం తగదంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వ్యవసాయ శాస్త్రవేత్తలను వెంటనే రంగంలోకి దింపి వేప చెట్లు ఎండిపోవడానికి ఎలా కారణాలపై పరిశోధనలు జరిపి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు చేరికలు



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 28:**

బిఆర్ఎస్ పార్టీలోకి బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో చేరిక.గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో 37వ వార్డు బీజేపీ టౌన్ జనరల్ సెక్రటరీ చిత్తారి కిరణ్ దంపతులు,శోభన్ గౌడ్,శివరాం గౌడ్,అరుణ్,తిరుమల గౌడ్,రాంగోపాల్ గౌడ్,మురళి,పరుశరాముడు,బాబు,సమీర్,నరసింహులు,మాలిక్,జాఫర్,అశోక్,తాయన్న,ఇబ్రహీం,తాయులు,మరియు తదితరులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.వారికి ఆంజనేయులు గౌడ్, బాసు హనుమంతు నాయుడు,బీఎస్.కేశవ్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కంట్రోల్ రూం

- కలెక్టరేట్‌లో 24 గంటల హెల్ప్‌లైన్ ప్రారంభం
- ఎన్నికల సమాచారం, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల ఫిర్యాదులకు ప్రత్యేక ఏర్పాట్లు

**మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా ఎన్నికల సమాచారం, ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టర్ కార్యాలయం)లో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్‌కు 08542--241165 హెల్ప్‌లైన్ నంబర్ కేటాయించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు ఈ నంబర్ ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే ఈ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు.

## ఆర్మీ ఉద్యోగాలపై యువతకు అవగాహన

- కలెక్టర్‌ను కలిసిన రిక్రూటింగ్ డైరెక్టర్ సునీల్ యాదవ్

**మహబూబ్‌నగర్, జనవరి 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, సికింద్రాబాద్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు, ఒకేషనల్ కోర్స్ విద్యార్థులకు భారత ఆర్మీలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందనే అంశాలపై వివరించారు. తదనంతరం జిల్లా కేంద్రంలో ఆర్మీ ర్యాలీ నిర్వహణకు అనుకూలంగా ఉన్న మౌలిక వసతులు, అవసరమైన ఏర్పాట్లపై వివిధ ప్రదేశాలను పరిశీలించారు. ర్యాలీ నిర్వహణకు ఉన్న అవకాశాలపై జిల్లా యంత్రాంగంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి శ్రీనివాస్‌తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

